



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 9 సెప్టెంబర్ 2025 పేజీలు 12


## గోదావరి జలాలతో నగరవాసులకు

# దాహార్తి తీరనుంది...

- 7360 కోట్ల నిధులతో గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మూసి ప్రక్షాళన చేసి తీరుతా..కడుపులో విషం పెట్టుకుని ప్రాజెక్టులను ఆపకండి.






గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) గోదావరి జలాలతో నగరవాసుల దాహార్తి తీర నుంది అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం గండిపేట జలాశయం ఆవరణలో 7360 కోట్లతో వ్యయంతో గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గోదావరి నది జలాలను మూసీ నది ఈసా నది లో సమ్మేళనం చేసి నగర వాసుల దాహార్తి తీర్చడానికి ఈ ప్రాజెక్టును ప్రారంభి స్తున్నామని అన్నారు. మిగతా 2లో

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** వికారాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, విద్యా కమిషన్ సభ్యులతో కలిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబోధన విధానం, చేపట్టాల్సిన విధి విధానాలపై స్పీకర్ తో కమీషన్ చైర్మన్, సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చామల రఘుపతి రెడ్డిలు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై సత్వర స్పందన

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి - పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచన



3 లో

## జల్‌పల్లిలో ప్లాస్టిక్ భూతం

- ప్రజల ఆరోగ్యానికి పర్యావరణానికి ముప్పు
- కిరాణా షాప్ నుంచి మొదలుకొని అనుమతులు లేని గోడౌన్లలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ నిలువ
- అధికారులు ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలంటున్న ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):జల్ పల్లిలో ప్లాస్టిక్ భూతం విపరీతంగా పెరిగింది. ఉదయం పాల దగ్గర నుంచి మొదలుకొని, కూరగాయలు, చిరుధాన్యాలు, కిరాణా షాప్ మొదలుకొని ప్రతి వస్తువుకు మిగతా 2లో

## విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మార్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుంది



- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8):** విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మార్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వికారాబాద్ లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ , డైట్ కళాశాలలను కమిషన్ సభ్యులు పిఎల్. విశ్వేశ్వరరావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది, విద్యార్థుల సంఖ్య పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ... మిగతా 3లో

# యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఏడిఏ బిజె సురేష్ బాబు

- డీలర్ అందరూ కచ్చితంగా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి
- రైతులందరూ నానో యూరియా వాడేలా ప్రోత్సహించాలి



మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్( 8) డీలర్లు అందరూ వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని అనధికారిక ప్రమాణాలలో ఎరువుల నిల్వలు చేయకూడదని చేవెళ్ల ఏడిఏ బిజీ సురేష్ బాబు అన్నారు సోమవారం మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు అనంతరం మండల మున్సిపాలిటీ పరిధిలోని ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ ఎవరు తమ షాపుల్లో అనర్ధికారిక ఎరువుల నిల్వలు ఉంచకూడదని అన్నారు ఎన్ఆర్పి రేటుకు భిన్నంగా రైతులకు మందులు కానీ ఎరువులు కానీ అమ్మకూడదని తెలిపారు ప్రతి డీలర్ బిల్ పుస్తకాల్లో సక్రమంగా ఎంట్రీ ఈ పి ఓ ఎస్ యంత్రంలో నమోదు చేయాలని అన్నారు ఇపిఓఎస్ బిల్ జనరేట్ అయిన తర్వాతనే యూరియా పంపిణీ చేయాలన్నారు ముఖ్యంగా యూరియా అధికంగా వాడితే నేల ఆరోగ్య త పాడై మొక్కకు ప్రతికూల ప్రభావం చూపుతుందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు సాధారణ యూరియాకు బదులుగా నానో యూరియాను వాడేలా రైతులను ప్రోత్సహించాలని నానో యూరియా మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన అన్నారు రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని గుర్తు చేశారు ఇకనుంచి యూరియా మొయినాబాద్ రైతు వేదికలో లభ్యమవుతుందని రైతులు గుంపులు గుంపులుగా ఏర్పడకుండా టోకెన్ సిస్టం ద్వారా యూరియా పొందవచ్చు అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఎరువుల డీలర్లు ఏ ఈ ఓ లు సునీల్ కుమార్ ఏ కుమార్ పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో యూరియా కోసం తప్పని తిప్పలు

-. రోజుల తరబడి కదలకుండా గంటల కొద్దీ బారులు తీరి ఎదురుచూపులు - రైతులకు సరిపడా యూరియాను అందించాలని మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పడకన్ టి వెంకటేశ్ డిమాండ్





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:8): మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సరిపోను యూరియా బస్తాలు ఇవ్వాలని ఈ రోజు ఉదయం స్థానిక తహసల్దార్ కార్యాలయం వద్ద మేన్ రోడ్డులో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. వెంకటేశ్ మాట్లాడుతూ గత 20 రోజుల నుండి మండల కేంద్రము లోని వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి వచ్చిన మని ఆయన అవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ ఐ. విజయ్ ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని ఆయన అన్నారు. కాని సంబంధిత అధికారులు వస్తారు మీరు ఇక్కడ ధర్నా చేయవద్దని ఎస్ ఐ. విజయ్ ఎంత నచ్చజెప్పినా వారు వినకుండా ధర్నా నిర్వహించారు. ఎస్ ఐ విజయ్ స్పందించి సంబంధిత ఏ ఒ. రాజేందర్ రెడ్డి తో పొన్ లో మాట్లాడిన తరువాత రోడ్డు మీద ధర్నా చేస్తున్న రైతుల ను సమాధానా పర్చారు. రేపు రెండు లారిల యూరియా వస్తదని అందరికీ యూరియా బస్తాలు ఇస్తామని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. రైతులు ధర్నా ను విరమించుకున్నారు.

## గణపయ్య లడ్డుకు పోటా పోటీ





గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) హిమగిరి నగర్ కాలనీ లోని జై మాతా ది యూత్ అసోసియేషన్ వారి గణనాథుడి లడ్డు 66 వేల రూపాయలకు పెద్ద లడ్డు అభిలాష్ గౌడ్ వేలంపాటలో దక్కించుకోగా. 63 వేల రూపాయలకు చిన్న లడ్డు సాయి తేజ కైవసం చేసుకున్నారు.

## ఈనెల 10వ తేదీన ఎంపీటీసీ, జడ్పిటిసి ఓటరు తుది జాబితా విడుదల

ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్0 8 ): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఆమనగల్లు మండలంలోని ,5 ఎంపిటిసి స్థానాలకు, ఒక జెడ్పిటిసి స్థానానికి, ఈనెల 6న డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ ముసాయిదా ఓటర్ లిస్ట్ ను మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శుల తోపాటు, మండల పరిషత్ కార్యాలయం లో పబ్లిష్ చేయడం జరిగిందని ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. ఈ ముసాయిదాలో ఏమైనా అభ్యంతరములు ఉంటే ఈ నెల 6-8 తేదీలోపు వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించడం జరుగుతుందని ఆమె వివరించారు. సోమవారం అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు.మేడిగడ్డ ఎంపీటీసీ స్థానానికి ఒక్క అభ్యంతరం రావడంతో దానిని తొలగించడం జరిగిందన్నారు.ఈ నెల 10 వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్టును పబ్లికేషన్స్ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# జల్‌పల్లిలో ప్లాస్టిక్ భూతం



**మొదటిపేజీ తరువాయి...** ప్లాస్టిక్ కవర్ల వాడకం తప్పనిసరి అయ్యింది. నిత్య జీవితంలో ఉదయం లేచిన మొదలు రాత్రి పడుకునే వరకు అనేక ప్లాస్టిక్ వస్తువులను వాడుతూ ప్రాణాలతో చెలగాట మాడు తున్నాం.దీనికి తోడు జల్ పల్లి మున్సిపాలిటీలో విచ్చలవిడిగా అనుమతులు లేని ప్లాస్టిక్ గోడౌన్లు ఏర్పడ్డాయి. రాత్రి వేళల్లో ప్లాస్టిక్ కవర్లను కాలుస్తూ స్వచ్ఛమైన గాలిని కలుషితం చేస్తున్నారు. రసాయనాలతో కూడిన ఈ ప్లాస్టిక్ మానవుడితో సహా సమస్త జీవజలానికి, పర్యావరణానికి హాని కలుగజేస్తున్న ప్లాస్టిక్ నియంత్రణకు మాత్రం జల్ పల్లి మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. వాడి పరేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను నగర ప్రాంతాల నుంచి సేకరించి, జల్ పల్లిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న గోడౌన్లకు తరలిస్తున్నారు. కొన్ని గోడౌన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల నుండి దుర్వాసన చెంది స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిస్తున్న, జల్ పల్లిలో మాత్రం విచ్చలవిడిగా ప్లాస్టిక్ నిల్వ, వాడకం కొనసాగుతుంది. మున్సిపాలిటీ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు చెత్తను ప్లాస్టిక్ కవర్లలో నింపి రోడ్డు మార్గాన పడేయడంతో మూగజీవాలు వాటిని తిని ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది.మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వాడకం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, జల్ పల్లిలో నిల్వ చేస్తున్న ప్లాస్టిక్ గోడౌన్లపై, కిరాణా షాపులలో విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గోదావరి జలాలతో నగరవాసులకు దాహార్తి తీరనుంది...

**మొదటిపేజీ తరువాయి...** నిజాం పాలకులు 1908 లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేత ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జలాశయాల ఆయకట్టులను కట్టి. వరదలు ఉప్పెనెల బారి నుండి నగర ప్రజలను కాపాడడమే కాకుండా నగర ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. ప్రతి సంవత్సరం హైదరాబాదు నగరంలో జనాభా పెరగడంతో నీటి సమస్య కూడా పెరిగిందన్నారు. ప్రజల దాహార్తి తీర్చడానికి ఆనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మంజీరా జలాలతో నగర ప్రజల దాహార్తి తీర్చిందని గుర్తు చేశారు. దాని తర్వాత అధికారంలో ఉన్న పాలకులు ఎవరు కూడా నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. మరల 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రస్తుతం జనాభాకు అనుగుణంగా శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం కోసం 73 60 కోట్లతో 20 టీఎంసీ గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జలాశయాలను నింపి నగరవాసుల కు మంచి నీటిని అందించబోతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో మంచినీటి సమస్య తీరుతుందని ఉద్ఘాటించారు. నగరవాసుల మంచినీటి సమస్య తీర్చడమే కాకుండా నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాధ్యులను కూడా కాపాడుతామన్నారు. వికారాబాద్ లో ప్రారంభమైన ముచ్కుందా నది మూసి నదిగా మారి కృష్ణానది లో కలిసే వరకు అందులోని నీరు విషం గా మారిందని అన్నారు. భువనగిరి ఆలేరు ప్రాంతాలలోని విషం నీటిని తాగి మూగజీవాలు ప్రాణాలు వదిలేస్తున్నాయన్నారు. ఆ ప్రాంతంలో పుట్టబోయే బిడ్డలు అంగ వైకల్యంగా పుడుతున్నారని తెలిపారు. మూసీ నది కారణంగా నల్గొండ జిల్లా ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని సూచించారు. ఇంత ప్రమాదకరంగా మూసి నది లోని నీరు మారితే ప్రక్షాళన చేయాలా వద్దా అని ప్రశ్నించారు.మూసీ నదిని ప్రక్షాళన చేస్తాను అని నలగొండ ప్రజలకు మాటిచ్చిన. వారికి ఇచ్చిన మాట ప్రకారం మూసీ నదిని సుందరీ కరణ చేసి తీరుతామన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయడం వలన హైదరాబాదు నగరం ప్రపంచంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని సమస్యలను తెచ్చిన వాటిని సమన్వయంతో పరిష్కరించుకుంటూ మూసి ప్రక్షాళన చేసి చూపిస్తామన్నారు.హైదరాబాదులోని డ్రైనేజీ నీరు మూసినదిలో కలవకుండా ఎస్ టి పీ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించి పరిగి తాండూర్ వికారాబాద్ చేవెళ్ల ప్రాంతాల కు గోదావరి జలాలను అందిస్తామన్నారు.మూసీ నది మురికి కూపంలో మారింది దాని ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం ఉంది. నరేంద్ర మోడీ గుజరాత్ లోని సబర్మతి నది ఉత్తర ప్రదేశ్ లోని. గంగా నది, ఢిల్లీ లో యమునా నదులను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేసుకున్నప్పుడు హైదరాబాదులోని మూసీ నదిని ఎందుకు అభివృద్ధి చేసుకోవద్దని బిజెపిని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా నగర అభివృద్ధికి అందరూ కలిసి రండి అని పిలుపునిచ్చారు. కడుపులో విషయం పెట్టుకొని ప్రాజెక్టులను ఆపకండి. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం ఉండాలన్నారు.హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే సుందరమైన నగరంగా తీర్చిదిద్ది లక్షలాదిమంది ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్, పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పరిగి , ఇబ్రహీంపట్నం, భువనగిరి నాంపల్లి ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మార్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుంది





**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ కళాశాలలోని మౌలిక వసతులు, చేపట్టాల్సిన పనులపై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలోని మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు జిల్లా కమిషన్ సభ్యులతో కలిసి వచ్చామన్నారు. అధ్యాపకుల, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలు కూడా తమ దృష్టికి వచ్చాయని అధ్యాపకుల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) విద్యార్థులు తమకు ఇంగ్లీషు, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందుబాటు లేవని, వసతి గృహ సదుపాయాలు కల్పించాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ పాఠ్యపుస్తకాల సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. డైట్ ఆవరణలో ఉన్న వసతి గృహంలో అన్ని మరమ్మత్తు పనులు చేపట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్వహించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబోధన విధానం, చేపట్టాల్సిన విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు.కమిషన్ చైర్మన్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, ప్రిన్సిపాల్ లు గీతా లక్ష్మీ పట్నాయక్, రామాచారి లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై సత్వర స్పందన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 8):**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమర్పించిన దరఖాస్తులపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియలతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులదేనని, అందుకే స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరితగతిన



పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. సోమవారం రోజు ప్రజావాణిలో మొత్తం 86 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, పౌరసరఫరాలు తదితర శాఖలకు చెందిన ఆర్జీలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి...

- **ఆలూరు బిజెపి నాయకులు డిమాండ్**
- **ప్రజావాణిలో ఫిర్యాదు**
- **ఆలూరు గేట్ నుంచి దుద్దాగు గేటు వరకు బీటీ రోడ్డును త్వరగా పూర్తి చేయాలి**
- **ఆర్ అండ్ బి సీఈ మోహన్ నాయక్‌కు వినతి**

**చేవెళ్ల,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** ఆలూరు కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ఆలూరు మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలూరు గ్రామంలో 12 వేల జనాభా ఉందని, 6000 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఆలూరు గ్రామం మండల ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని తెలిపారు.కావున ఆలూరు గ్రామాన్ని అంతారం, తలారం, తంగడపల్లి, దుద్దాగు, దేవరంపల్లి, ఘనపూర్, ఖానాపూర్, మడికట్టు, నౌలాయపల్లి, మిర్జాగూడ, హస్తేపురం గ్రామాలతో కలిపి మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా ఆలూరు గెట్ నుంచి దుద్దాగు గేటు వరకు బీటీ రోడ్డు ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2012లో మంజూరు చేసిందని, ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి సీఈ మోహన్ నాయక్ కు వారు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కుమ్మరి కృష్ణ, మధు మోహన్ రెడ్డి, కమ్మరి మోహన్, మురళీధర్ రావు, యాదగిరి, పరిగి మాణిక్యం, కొండకల కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



ఆర్ అండ్ బి సీఈ మోహన్ నాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు...



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం..

# వీర్లపల్లిలో టవర్ ఎక్కి వ్యక్తి హల్చల్...

## తన భూమి పట్టా చేయడం లేదని ఆరోపణ



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):**
మర్పల్లి మండలం వీర్లపల్లి గ్రామంలో ఓ వ్యక్తి టవర్ ఎక్కి హల్చల్ చేసిన సంఘటన చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వీర్లపల్లి గ్రామానికి చెందిన వడ్ల కాశీనాథ్ కు వారసత్వంగా ఉన్నా నాలుగు ఎకరాల భూమి పట్టా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామం లోని టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడ చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చి కిందకు దించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# వీరేందర్ గౌడ్‌ను సన్మానించి చేవెళ్ల బీజేపీ నాయకులు



**చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమించ బడిన తూళ్ల వీరేందర్ గౌడ్ ను సోమవారం చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శాలవతో సత్కరించారు. పరిగి నుండి హైదరాబాద్ వెళుతున్న సందర్భంగా చేవెళ్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, శర్వాలింగం, మండల మాజీ ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, వెంకట్ రామ్ రెడ్డి, నాయకులు కృష్ణ, నాగరాజు గౌడ్, వెంకటేష్, మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పెద్దేముల్‌లో 77 పోలింగ్ స్టేషన్‌లు

## – ఎంపీడీఓ రతన్‌సింగ్



పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రతన్‌సింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):**
పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ, డ్రాఫ్ ఎలక్ట్రో రోల్స్ మరియు డ్రాఫ్ పోలింగ్ స్టేషన్లపై గ్రామ పంచాయతీ వారిగ డ్రాఫ్ట ఓటరు లీస్టు మరియు డ్రాఫ్ పోలింగ్ స్టేషన్‌లపై వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీఓ రతన్‌సింగ్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో 77 పోలింగ్ స్టేషన్‌లు ,మొత్తం 40వేల 828 ఓటర్లు, అందుల్లో పురుషులు -19, 804 . స్త్రీలు -21024 ఉన్నారని ఎంపీడీఓ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు హజరయ్యారు.

# మా భూముల్లో ఆర్‌ఆర్‌ఆర్ వద్దు... వ్యవసాయమే ముద్దు...

## – హెచ్‌ఎండిఏలో వినతి పత్రం అందజేసిన తంగళ్లపల్లి గ్రామ రైతులు




కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 8): మా భూముల్లో నుంచి రిజినల్ రింగ్ రోడ్డును వేయవద్దని మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ రైతులు సోమవారం హైద్రాబాద్‌లోని హెచ్‌ఎండిఏ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లి రైతులు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న చెరువు కింద దాదాపు 100 ఎకరాల వరకు వ్యవసాయ పొలం ఉంటుందని, అలాగే ఊరికి దగ్గరగా పెద్ద వాగు ఉండడంతో తమ పోలాలకు నీటి వసతి పుష్కలంగా ఉందని, దీంతో తామందరం సంవత్సరానికి రెండు పంటలు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. రిజినల్ రింగ్ రోడ్డు తమ పంట పోలాల నుంచి నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిసిందని, దీనివల్ల గ్రామంలోని చాలా మంది రైతులు రిజినల్ రింగ్ రోడ్డు కోసం భూములను కోల్పోవలసి వస్తుందని, వ్యవసాయమే జీవనాధరంగా బ్రతుకుతున్న తమ జీవితాలు ఆగమ్యగోచరంగా మారుతాయని, తమ పిల్లలకు భవిష్యత్తు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ జీవితాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు రిజినల్ రింగ్ రోడ్డును పచ్చని పంట పోలాల నుంచి కాకుండా, బంజరు భూముల మీదుగా నిర్మాణం చేయాలని తంగళ్లపల్లి గ్రామ రైతులు కోరారు. అధికారులకు వినతి పత్రం అందజేసిన వారిలో పి రవీందర్‌రెడ్డి, కె బాల్‌రాజ్, కె శేఖర్, శ్రీశైలం, కే పోషయ్య, జి వేంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఐక్యతతోనే గౌడ కులస్తుల అభివృద్ధి

## – గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేశ్ గౌడ్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08): గౌడ కులస్తులు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని గౌడ సంఘం కడ్తాల్ మండల అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ,గ్రామాల్లో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం అందరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఐక్యతతో ఉంటే అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్, సినీయర్ నాయకులు కందికంటి యాదయ్యగౌడ్, కందికంటి వెంకటయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో కడ్తాల్ పట్టణ గౌడ యువజన సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాలే శివగౌడ్, ఉపాధ్యక్షులుగా కందికంటి శ్రీనివాస్ గౌడ్, మాలే శేఖర్ గౌడ్, రావుల మహేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా కందికంటి అనిల్ గౌడ్, కందికంటి శ్రీనుగౌడ్, మాధారం నరేశ్ గౌడ్, జగదీశ్ గౌడ్, కార్యదర్శులుగా అనేగౌని చిన్నాగౌడ్, సందీప్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మాధారం మహేందర్ గౌడ్, సురిగి శివగౌడ్, కోశాధికారిగా కార్తీక్ గౌడ్, సహయ కార్యదర్శులుగా నాగులు, హరీశ్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా , సురిగి మల్లేష్ గౌడ్, అంజయ్య ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, నాయకులు కేశవులుగౌడ్, శ్రీరాములుగౌడ్, మాలే శ్రీనివాస్ గౌడ్.అనేగోని మహేందర్ గౌడ్,, మాలే యాదయ్యగౌడ్, అనేగౌని అంజయ్య, కనీదికంటి రమేష్ గౌడ్, మాలే రమేష్ గౌడ్, మాలే జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- మంజూరు అయిన రోడ్డును ప్రారంభించని వైనం
- ముచ్చర్ల– పోతుబండ తండ రోడ్డును పరిశీలించిన బీఆర్‌ఎస్ నాయకులు



కందుకూరు,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08): ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ విమర్శించారు. కందుకూరు మండలంలోని ముచ్చర్ల నుండి పోతుబండ తండ వరకు 2.72 కోట్ల రూపాయలు మంజూరు అయిన రోడ్డును త్వరగా ప్రారంభించాలని బీఆర్‌ఎస్ నాయకులు విన్నవించారు. సోమవారం ముచ్చర్ల బీటీ రోడ్డును బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ముచ్చర్ల గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని కలిసిన పక్షంలో రోడ్డును పరిశీలించి త్వరలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని, అంతకు ముందు రోడ్డు ఇరువైపుల రోడ్డులోకి వచ్చిన చెట్లను తొలగించి గుంతల్లో మట్టిపోస్తామని అధికారుల తెలిపినట్లు వారు వెల్లడించారు. పేరుకే ముచ్చర్ల పోర్ట్ సీటీ అని, రోడ్డుకూడా సరిగా లేదని ప్రజలు వాపోతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో డబుల్‌రోడ్డు మంజూరు అయిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలమోని అశోక్ ముదిరాజ్, ముచ్చర్ల అధ్యక్షుడు బండ నర్సింహ, యువనాయకుడు దేరంగుల మోహన్, ఉట్లపల్లి అధ్యక్షుడు చిప్పలపల్లి రాజు, దేరంగులశ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, బండ రవి,నీలం రామకృష్ణ,యు.మల్లేష్,మోడే రాజు, నర్సింహ,బొర్ర రాజు, చెన్నారెడ్డి,ఆనంద్, కె.జంగయ్య, కేటిగాని రవి తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండలంలో 23659 మంది ఓటర్లు – ఎంపిడివో లక్ష్మి అనురాధ

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 8): కొందుర్గు మండలంలో మొత్తం 23659 మంది ఓటర్లు ఉన్నారని ఎంపిడివో లక్ష్మి అనురాధ తెలిపారు. ఎంపిటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల మండలాధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 8 ఎంపిటీసీ, ఒక జడ్పీటీసీ స్థానానికి సంబంధించి 43 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, మార్పులు, చేర్పులు ఏమైనా చేయాలంటే తెలపాలని వివిధ పార్టీల నాయకులను కోరారు. సమావేశంలో సూపరిండెంట్ ఎం గణపతి, వివిధ పార్టీల నాయకులు సి లక్ష్మికాంతరెడ్డి, కందుకంల రాములు గౌడ్, రాయికంటి గోపాల్,చేవెళ్ల కృష్ణయ్య, ఈ బుచ్చయ్య గౌడ్, పి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రేప్ కేసులో 20యేండ్ల జైలు, రూ.5వేల జరిమానా



న్యాయమూర్తిచే జైలుశిక్ష పడ్డ ముద్దాయి మేరావత్ శ్రీను

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08): మాడ్గుల పోలీస్‌స్టేషన్‌లో 2020 జూన్ 16న నమోదైన రేప్ కేసులో మండల పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండకు చెందిన ముద్దాయి మేరావత్ శ్రీను (23)కు 20యేండ్ల జైలుశిక్ష, 5వేల రూపాయల జరిమానా విధిస్తూ షాద్‌నగర్ రేప్ అండ్ ఫోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ జడ్జీ ఆంజనేయులు తీర్పు వెలువరించినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. అప్పట్లో బాధితురాలి ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. సైదులు ఐపిసి 376(2)(ఎన్), 376(3), 323 మరియు 5,6 ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టగా అనంతరం మాడ్గుల సి.ఐగా వచ్చిన బి.ఉపేందర్‌రావు దర్యాప్తు చేపట్టినట్లు సి.ఐ వివరించారు. ఈ కేసులో సోమవారం ముద్దాయికి న్యాయమూర్తి 20యేండ్ల జైలుశిక్ష, 5వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కేసు దర్యాప్తును సమర్ధవంతంగాచేపట్టి ముద్దాయికి శిక్ష పడడంతో పాటు బాధితురాలికి న్యాయం జరిగేలా కృషిచేసిన మాడ్గుల పూర్వపు సి.ఐలు సైదులు, ఉపేందర్‌రావులతో పాటు అడిషనల్ పిపి గ్రేడ్-2 శంకరాచారి, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు జాఫర్ , యు. నాగరాజులను సి.ఐ వేణుగోపాల్ అభినందించారు.

# ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(08): ఎంపీటీసీ ,జడ్పీటీసి ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో శైలజరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితి అధికారి రవీందర్‌రెడ్డి, సీనియర్ సహాయకులు అశోక్ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...




మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8): ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి హజరై ఉపాధ్యాయులను అందరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08): రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డు అందుకున్న కె.బాలాజీ ఉపాధ్యాయులను సోమవారం మున్సిపల్ పరిధిలోని దామరిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో దామరిగిద్ద మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నత్తులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహులు, ప్రభాకర్, అంజయ్య, అనిల్ తదితరులు ఉన్నారు.

## డంపింగ్‌యార్డ్‌తో
# చేపలు చనిపోతున్నాయి - పంటలు నాశనం

● వెంటనే మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలి : మన్నె రాజు ● జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ కాలుష్యంపై ఎదులాబాద్ మత్స్యకారులు కలెక్టరేట్ వద్ద ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 8):** జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్, చెర్లపల్లి పరిశ్రమల వ్యర్థాలు, నాగారం–ఘట్కేసర్ మున్సిపాలిటీల మురుగునీరు ఎరుమల్లె వాగులో కలిసిపోతూ ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును తీవ్రంగా కలుషితం చేస్తున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా కురిసిన వర్షాలతో ఈ కలుషిత జలాలు మరింతగా చేరడంతో లక్షల రూపాయల విలువైన చేపలు చనిపోయాయని పేర్కొన్నారు. చెరువు కింద సుమారు 3,000 ఎకరాల వరిసాగు పంటలు దెబ్బతిన్నాయని, భూగర్భజలాలు కలుషితం కావడంతో పశువులు నీరు తాగలేని దుస్థితి ఏర్పడిందని రైతులు, మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సమస్య పరిష్కారం కోసం ఎదులాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో, సంఘం అధ్యక్షుడు మెంగ బాలకృష్ణ అధ్యక్షతన సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున ధర్నా చేపట్టారు.

ఈ ధర్నాకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మన్నె రాజు,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డిలు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మన్నె రాజు మాట్లాడుతూ – “చేపలు చనిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధి నాశనం అవుతోంది. వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. లేనిపక్షంలో మరింత తీవ్రమైన ఆందోళనలు తప్పవు” అని హెచ్చరించారు. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ – “ప్రజల కష్టాలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి. పార్టీ తరఫున పూర్తి మద్దతు ఇస్తాం. సమస్య పరిష్కారం కోసం అధికారులపై ఒత్తిడి తెస్తాం” అని స్పష్టం చేశారు.

ఆందోళనలో పాల్గొన్న మత్స్యకారులు–రైతులు, లక్ష్మీనారాయణ చెరువును రక్షించాలని, ఎరుమల్లె వాగును ఘనపూర్ వద్ద మూసివేసి నేరుగా మూసీ నదిలో




కలపాలని, చనిపోయిన చేపలకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని, రైతులు–మహిళా కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే ఉద్యమం మరింత ముదురుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మను చౌదరి కి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పూస బాల్ రాజు, ప్రధాన కార్యదర్శి పూస బాలయ్య, నాయకులు రమేష్, హరిశంకర్, విజయ్, బాల ప్రసాద్, రాజు, రాచకట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన వారికే మళ్లీ యూరియ ఎరువులు...

● పెద్దేముల్‌లో యూరియ కోసం బారులు... ● మూడు గంటల నిలబడితే ఒక్క సంచి పంపిణి ● పట్టించుకోని పాలకులు, అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** ఆర కోర ఎరువులతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు.వచ్చిన ఎరువులను బ్యాంకు సిబ్బంది ఇచ్చిన వారికే మళ్లీ ఎరవులు ఇవ్వడం, వచ్చిన ఎరువులను పక్కదారి పట్టించడంతో అమాయక రైతులు అందక నానా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయాన్ని సంబందిత అధికారులకు తెలసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. మూడు రోజుల క్రితం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంకు 260 బస్తాల యూరియను ప్రభుత్వం పంపిణి చేసింది.అప్పట్లో రైతులకు యూరియ సరిపోదంటు పంపిణిని నిలపివేశారు. ఐదు రోజులైన ప్రభుత్వం యూరయను పంపిణి చేయక పోవడంతో బ్యాంకు అధికారులు ఉన్న ఎరువులను సోమవారం పంపిణి చేయడానికి సిద్దం అయ్యారు. ఈ విషయం తెలసిన వెంటనే


పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం ముందు ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

పెద్దేముల్, గాజీపూర్, మంబాపూర్, బుద్దారం, రుద్రారం, మారేపల్లి,జనగాం, బండపల్లితో పాటు పలు గ్రామాల రైతులు ఉదయం 6 గంటలకే ఎరువుల కోసం పెద్దేముల్ రైతు సేవా సహకార సంం ముందు బారులు తీరారు. ఉన్న ఎరువులను బ్యాంకు సిబ్బంది పోలీసుల సహకారంతో రైతుకు ఒక్క సంచి చోప్పున పంపిని చేశారు. అయిన ఇంక సుమారు 150 నుండి 200 మంది వరకు రైతులకు ఎరువుల అందక నిరాషకు గురయ్యారు. మళ్లీ వచ్చిన వెంటనే తప్పకుండా ఇస్తామంటు చెప్పడంతో పలు గ్రామాల రైతులు అధికారుల తీరు పై మండి పడుతున్నారు. రైతు సేవా సహకార సంఘం సిబ్బంది ఇష్టం వచ్చిన వారికి ఎరువులు ఇస్తున్నారంటు పలువురు రైతులు వాపోయారు.

వారం రోజుల నుండి యూరియ కోసం తిరుగుతున్న తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని పెద్దేముల్, గాజీపూర్, మంబాపూర్, బుద్దారం, మారేపల్లి,జనగాం, బండపల్లితో పాటు పలు గ్రామాల రైతులు మండి పడుతున్నారు. పంటలు చేతికి వచ్చిన కనీసం యూరియ పంపిణి కాకపోవడం సిగ్గు చేటని అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఎరువులు సక్రమంగా అందచేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# ఖాతా దారుల పట్ల బ్యాంక్ క్యాషియర్ దురుసు ప్రవర్ధన

● చోద్యం చూస్తున్న బ్యాంకు మేనేజర్

**దోమ, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 08):** దోమ మండల బిసి సంక్షేమ అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్ దోమ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియాలో సిబ్బంది ఇప్పటికైనా తమ తీరు మార్చుకోరా అని దోమ మండల బిసి సంక్షేమ అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్ మండిపడ్డారు.గోవర్ధన్ మాట్లాడుతూ సోమవారం ఖాతాదారులు బ్యాంక్ కు వెళ్లగా ఉదయం నుండే సర్వర్ రావడం లేదనే సాకుతో కాలాయాపన చేస్తున్నారని, సర్వర్ రావడం లేదంటే బ్యాంక్ ఎందుకు తెరచారని, బయట బోర్డు పెట్టాలని గోవర్ధన్ ప్రశ్నించగా సంభంధిత క్యాషియర్ అతి ఉత్సాహంతో మేనేజర్ సమక్షంలో ఖాతాదారులతో బోర్డు మేము పెట్టమని, మీ దిక్కున్న చోట చెప్పుకోమని దుర్భాషలాడుతున్నాడని, ఇంకో వింత విషయం ఏమిటంటే మేనేజర్ ముందున్న తమ సిబ్బందిని మందలించ లేకపోతున్నాడని, పై అధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో ఖాతాదారుల నిమిత్తమై పని చేసే సిబ్బందిని నియమించాలని ఆవేదన వ్యక్తం చేశారు.






## వికలాంగుల కాలనీకి నీటి సరఫర చేయాలని కమిషనర్‌కు సిపిఐ పార్టీ నాయకుల వినతి


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ పార్టీ నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) :** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ కెఎల్ మహేంద్రనగర్ (వికలాంగుల) కాలనీలో నీటి సదుపాయం కల్పించాలని, పన్నుల మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సీపీఐ పార్టీ నాయకులు కల్లూరి జయచంద్ర, లొట్టి ఈశ్వర్లు సోమవారం పోచారం మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానందకు వినతి పత్రం ఇచ్చారు. అన్నోజిగూడ సర్వే నంబర్ 14లో దాదాపు 296 మంది వికలాంగులకు 2011లో ఇండ్లు కేటాయించారని, నాటిని నుండి వికలాంగులు తమ సొంత డబ్బులతో బోర్ల ద్వారా ఇండ్లలోకి నీటి సరఫర చేసుకుంటున్నారని, 2014 నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్ నుండి నీటి సరఫర చేయాలని కమిషనర్‌కు విన్నపించారు. వికలాంగుల ఇండ్లకు పన్నులు వసులు చేయవద్దని ప్రభుత్వం చెపుతున్నప్పటికి మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఇంటి పన్నులు వసులు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పోరాటాం చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేని షాప్‌లను మూసివేత



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08):** సీడిఎంఎ నుండి ఆదేశాలు రావడంతో వికారాబాద్‌మున్సిపల అధికారులు ట్రేడ్ లైసెన్స్‌లో ఫోకస్‌పెట్టారు. గత నెల నుండి పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ తనిఖీలు కొనసాగుతన్నాయి. లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం కొనసాగిస్తున్న నిర్వహకులకు అవగాహన కల్పించారు. తప్పకుండా లైసెన్స్ తీసుకోవాలని వారికి ఆదేశించారు. పట్టణంలో వారి ఆదేశాలకు కొందరు లైసెన్స్‌ను తీసుకోగా మరి కొందరు పెడచెవని పెట్టారు. దీంతో లైసెన్స్ తీసుకోకుండా కొనసాగుతన్న వ్యాపారాలపై దాడులు చేశారు. సోమవారం హెల్త్ ఆఫీసర్, ఇంచార్జ్‌శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ ఏసుదాసు ఆద్వర్యంలో తనికీలు నిర్వహించగా లైసెన్స్‌లేని షాప్‌లకు తాలాలు వేశారు. సుమారు 10 నుండి 15 షాప్‌లకు పైగా మూసి వేసి తాళం వేయడంతో వ్యాపారులు మున్సిపల్ కార్యాలాయిని వెల్లి ట్రేడ్ సెన్స్‌కు ధరఖాస్తు పెట్టుకున్నారు. దీంతో లైసెన్స్‌పొందిన వ్యాపారులకు మున్సిపల్ అధికారులు తాళాలను అప్పగించారు. ఈ దాడులలో ఎనివైరల్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్‌లు – అశయ్య,వినోద్, బాబా, రాజు, శంకర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఏపీఎంను సన్మానించిన మహిళా సమాఖ్య సభ్యులు


ఏపీఎంను సన్మానిస్తున్న మహిళ సంఘ సభ్యులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** కుల్కచర్ల మండల ఎపిఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా కుల్కచర్ల గ్రామ మహిళా సంఘం సమావేశానికి హాజరైన ఎపిఎం శ్రీనివాస్ రెడ్డిని గ్రామ సంఘం 2 ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకటయ్య, విఓఎ భూరకొండ కృష్ణవేణి, అధ్యక్షురాలు గాదె.పావని, కోశాధికారి సరస్వతి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో గురువుల పాత్ర ప్రాముఖ్యమైంది...



రంగారెడ్డి జిల్లా ఫిషర్మన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్



మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్( 8 ) ప్రతి ఒక్కరి జీవితంలో గురువుల పాత్ర చాలా ప్రాముఖ్యమైందని ఉపాధ్యాయులు విద్యార్థుల తప్పులను సరిదిద్ది వారి జీవితాలను సన్మార్గంలో నడిపిస్తారని అందుకే ఉపాధ్యాయులకు ఒకరోజు కేటాయించడం జరిగిందని ఆ రోజే ఉపాధ్యాయ దినోత్సవం అని రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని బాకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గురువుల పాత్ర ముఖ్యమైనదని విద్యార్థులు తప్పులు చేసే సరిదిద్దీ వారి జీవితాలను సన్మార్గంలో నడిపించే గురువులు కాబట్టి భారతదేశంలో గురువులను పూజించే దినంగా సెప్టెంబర్ 5వ తేదీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఏ రంగంలో ఏ గురువులకు లేని విలువ ప్రాధాన్యత ఒక్క ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు గురువుల పట్ల గురువుల వద్ద ప్రతి ఒక్కరూ విధేయత కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత గణిత శాస్త్రం ఉపాధ్యాయులు సిద్ధం శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి నరసింహారెడ్డి శివయ్య భగీరథ సురేఖ జబీన్ బేగం ప్రకాష్ అమ్మ ఆర్దర్స పాఠశాల వైస్ చైర్మన్ శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్ నిర్మల వనిత గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం విజయవంతం

- ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:8): ఈ రోజు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా పై , ఎం పి టి సి పోలింగ్ కేంద్రాల్లో మార్పులు, ఎం పి టి సి. వార్డు విభజన లో అభ్యంతరాలు ఉంటే వాటిపై ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ అన్ని రాజకీయ పార్టీల నాయకుల తో స్పష్టమైన అవగాహన చేశారు. మండలంలోని అన్ని ఎం పి టి సి. కేంద్రాలు ఓకే అన్నారు. కాని ఒక గుంజాల్ పహాడ్ ఎం పి టి సి పోలింగ్ స్టేషన్ నంబర్ 32 ను ఇక్కడి నుండి చలివెంద్ర ము పల్లి కి మార్చాలని అఖిల పక్షం సభ్యులు కోరినట్లు ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే అఖిల పక్షం సభ్యులు ఒక వినతిపత్రం సమర్పించారు అని ఆయన తెలిపారు. %అ%. ఈ విషయం గురించి నేను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మీరు ఇచ్చిన వినతిపత్రం సమర్పించి రేపటిలోగ జిల్లా అధికారుల నిర్ణయం సభ్యులందరి కి తెలియచే స్త నని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే ఇదివరకే ఓటర్ల జాబితా లో చనిపోయిన వారి నీ ఎలా అని వాటి గురించి ఎమ్మార్వో జగదీశ్వర్ మాట్లాడుత రని ఆయన తెలిపారు. అనంతరం తహశీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఓట ర్ల జాబితాలో ఒక్కో గ్రామపంచాయితీ లో చనిపోయిన వారి పేర్లు రెండు మూడు సార్లు జాబితాలో పేర్లు నమోదు అయినట్టు నదృష్టికి వచ్చినట్టు జగదీశ్వర్ తెలిపారు. ఆ చనిపోయిన వారి పేర్లు తొలగిస్తామని సమావేశంలో ఆయన తెలిపారు. అలాగే మిరు మీ గ్రామ ము లో నివసించ కుండా వెరె పట్నాలలో ఉండి కేవలం ఓటు వేయడానికి మాత్రమే వస్తారని కొంత మంది నాయకులు నా దృష్టికి తెచ్చారు అని ఆయన అన్నారు. ఈ తొలగింపు లకు గాను, చేర్పులకు గాను నిరంతర ప్రక్రియ అని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. మీ గ్రామ ము లో ఎవ్వరినైన ఓటర్ జాబితా నుండి తొలగించాలని అనుకొన్నవారు అదే వార్డుకు సంబంధించిన వ్యక్తి తో ఫామ్ 6. ఉంటుంది అని ఆ ఫామ్ నింపి మా కార్యాలయంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ. హన్మంతు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, బి జె పి పార్టీ అధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, బి ఎస్ పి అధ్యక్షుడు చెన్నయ్య, డీ ఎస్ పి అధ్యక్షుడు బిక్షపతి, టీ డీ పీ. అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# చిన్ననాటి జ్ఞాపకాలకు గుర్తుగా...

▶▶ ఏ స్థాయిలో ఉన్న ఏ హెూదాలో ఉన్న పాఠశాల రుణం తీర్చుకుంటున్న

▶▶ ప్రతి విద్యార్థి జీవితానికి పునాది పాఠశాలలోనే పడుతుంది ▶▶ మాజీ పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్( 8) ఎక్కడెక్కడ పుట్టి ఈ పాఠశాల ఒడిలోనే జీవితంలో అతి ప్రాముఖ్యమైన ఉపాధ్యాయుల చేతిలో విద్యాబుద్ధులు నేర్చుకొని పెరిగి పెద్దవారమై ఏ స్థాయిలో ఉన్న ఏ హెూదాలో ఉన్న నా చిన్ననాటి పాఠశాలను చూడగానే నా మదిలో మెదులుతాయని ఆ జ్ఞాపకాలకు గుర్తుగా పాఠశాలకు నా వంతు బాధ్యతగా ఏదో ఒకటి చేయాలన్న సంకల్పంతో విద్యార్థులకు నా వంతుగా ఉడతా భక్తిగా చేయూతనివ్వాలని ఉద్దేశంతో విద్యార్థులకు షూస్ సాక్సులు పంపిణీ చేశానని మాజీ పిఏసీ ఎస్సీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని హై స్కూల్ ప్రైమరీ స్కూల్ 450 మంది విద్యార్థులకు షూస్ సాక్సులు మాజీ పిఏసిఎస్సి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద మంగళారం తన సొంత గ్రామం కావడంతో చిన్నతనంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని స్కూల్ డ్రెస్సులు సరిగ్గా లేక వేసుకుందామంటే కాళ్లకు కనీసం చెప్పులు కూడా లేకుండా పాఠశాలలో విద్యాబోర్డులు నేర్చుకున్నామన్నారు సమాజంలో అతి ప్రాముఖ్యమైన ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నేర్చుకొని ఎన్ని ఆస్తి పాసులు సంపాదించిన ఏ హెూదాలో ఉన్న నా చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అందుకే నేను చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు ఉడత భక్తిగా చేయూతనందించాలని ఉద్దేశంతో హై స్కూల్ ప్రైమర్ స్కూల్ మొత్తం 450 మంది విద్యార్థులకు షూస్ సాక్సులు పంపిణీ చేశానన్నారు ఈ పోటీ ప్రపంచంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులే ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు ప్రతి వ్యక్తి జీవితానికి పునాది పాఠశాలనే కాబట్టి పాఠశాల దశలో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటరు ముసాయిదా జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలి

▶▶ ఎంపీడీవో బి.సరిత ▶▶ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08): ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాల వారిగా ఓటరు ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో సరిత సూచించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు.మండలంలో 16 ఎంపీటీసీ లకు గాను 51706 ఓటర్లు, 92 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయా పోస్టు కోసం బీఫార్మసీ అభ్యర్థి దరఖాస్తు

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 8): ఎంత పెద్ద చదువు చదివినా, చిన్న ప్రభుత్వ ఉద్యోగం దొరికినా చాలూ, జీవితం సాఫీగా సాగిపోతుందని చాలా మంది భావిస్తుంటారు. తాము చదివిన చదువుకు, తాము దరఖాస్తు చేస్తున్న ఉద్యోగాలకు ఎలాంటి సంబంధం లేకపోయినా, ఏదో ఒక ప్రభుత్వం ఉద్యోగం దొరికితే చాలూ అంటూ చాలా మంది నిరుద్యోగులు భావిస్తుంటారు. అలాంటి కోవలోకే వస్తుంది ఈ సంఘటన. కానీ అది ప్రభుత్వ ఉద్యోగం కాదు, కాంట్రాక్టు ఉద్యోగం వివరాల్లోకి వెళితే... సమగ్ర శిక్ష పథకం లో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి కొందుర్గు మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విభాగం ప్రారంభించడం కోసం, పాఠశాలకు ఒక ప్రీ-ప్రైమరి ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టులు మంజూరు చేశారు. ప్రీ-ప్రైమరి ఇన్‌స్ట్రక్టర్ పోస్టు కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందినవారు, ఆయా పోస్టు కోసం 7వ తరగతి చదివిన వారు, 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల్లోపు ఉన్న వారు, సెప్టెంబర్ ఆరో తేదీ వరకు దరఖాస్తులను చేసుకోవాలని, అభ్యర్థుల ఎంపిక మండల స్థాయి కమిటి ద్వారా జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం అధికారులు దరఖాస్తులను పరిశీలించారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టు కోసం 11 దరఖాస్తులు, ఆయా పోస్టు కోసం 3 దరఖాస్తులు వచ్చాయి. ఆయా పోస్టు కోసం 7వ తరగతి అర్హత ఉండగా వచ్చిన మూడు దరఖాస్తులలో ఒక అభ్యర్థి బిఫార్మసీ విద్యార్హత ఉండడం ఆశ్చర్యపరిచింది. ప్రీ ప్రైమరి విభాగం అంటే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ, ప్రస్తుతం యూకేజీ ప్రారంభం కానుంది. ప్రైమరి విభాగంలో 4 సంవత్సరాలు దాటిన చిన్నారులకు ప్రవేశం ఉంటుంది. ఆయా ఆ చిన్నారులకు అన్ని రకాల సేవలు చేయాల్సి ఉంటుంది. అలాంటి పోస్టుకు ఎక్కువ చదివిన అభ్యర్థి దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది. మరి ఎవరికి వస్తుందో ఆయా పోస్టు వేచి చూడాల్సిందే...

## నేడు ఇంటర్వ్యూకు హాజరుకండి

మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ పాఠశాలలో ప్రీ-ప్రైమరి విభాగం లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల ఎంపిక కోసం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని ఎమ్మార్సి భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు సకాలంలో ఇంటర్వ్యూకు హాజరుకావాలని మండల విద్యాశాఖాధికారిణి గాయత్రిదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన నల్లవెల్లి బీజేపీ కార్యకర్తలు



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8): యాచారం మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరారు. సోమవారం నల్లవెల్లి మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో నల్లవెల్లి పదో వార్డు సభ్యులు కాంగ్రెస్ కండువాలు ధరించి పార్టీలో చేరారు. పదవ వార్డు సభ్యులు జరుపుల సంగీతతో కలిసి జరుపుల లోక, జరుపుల కిషన్, రామావత్ సుధాకర్, బీజేపీ కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, ప్రధానంగా మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో భరోసాగా నిలుస్తుందని, హస్తం వారి నేస్తంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడు నిర్విరామంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానమోని జగ్గయ్య, ఉపాధ్యక్షుడు కాసాని వెంకటయ్య, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొరిగె హరి కిషన్, సేవ దళ్ మండల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్, మండల ఎస్టీ సెల్ చెర్మన్ మేరావత్ మోతిలాల్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గుండమల్ల వంశీ,బుచ్చయ్య, వెంకటేష్, శివ,శంకర్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- ప్రజావాణికి 83 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, తప్పని సరిగా మండలాలో స్కూల్స్, రేసిడేన్సీయల్స్‌లో విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న బోజనాలను పరిశీలించాలని, డెంగ్యూ,మలేరియా జ్వరాలు రాకుండా చుసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు అందరు సమయ పాలన పాటించాలని , ప్రతి సోమవారము జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పనులపై వెళ్ళే అధికారులు ముందుగా పర్మిషన్ తీసుకోవాలని, అధికారి పర్మిషన్ తీసుకుంటే సెకండ్ లెవల్ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ కాంట్రాక్టర్ల కడుపుకొట్టకు సార్

- కీసర విద్యుత్ ఏఈ మురళి కృష్ణపై ఆవేదన వ్యక్తం చేసిన స్థానిక విద్యుత్ కాంట్రాక్టర్ ముక్క మహేందర్



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 08):** విద్యుత్ కాంట్రాక్టుల విషయంలో లోకల్ నాన్లోకల్ అంటూ వ్యత్యాసాలు చూపడం సరైంది కాదని టి జి ఎస్ పిడిసిఎల్ క్యాపిటల్ వర్క్స్ కాంట్రాక్టర్ ముఖ్య మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య మహేందర్ కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. ఏఈ మురళీకృష్ణ నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టి లోకల్ కాంట్రాక్టులకు పొట్ట కొడుతుంనాడన్నారు. నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు త్వర త్వరగా ఎస్టిమేట్లు వేస్తూ లోకల్ కాంట్రాక్టులకు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటుంనాడని అన్నారు. రైతులకు అవసరమైన సమయంలో స్తంభాలకు ఎస్టిమేట్ వేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తూ లోకల్ కాంట్రాక్టుల పనుల్లో తిరకాస్తులు పెట్టుతూ కాలయాపన చేస్తున్నాడన్నారు.

అదే నాన్ లోకల్ కాంట్రాక్టుల విషయంలో త్వర్వ త్వరగా ఎస్టిమేట్లు కస్టూమర్ల దగ్గర వర్కులు ఇప్పిస్తూ నాన్ లోకల్ కాంట్రాక్టర్లతో ఏఈగ చేతులు కలుపుతున్నాడని ఆరోపించారు. లోకల్ విద్యుత్ కాంట్రాక్టర్ల పొట్టకండి ఎం కావాలో చెప్పండి అంటూ కోరుతున్నాడు ముక్క మహేందర్.

**ఆరోపణలు నిజం కావు:ఏఈ మురళీ కృష్ణ**

ఇక ఈ ఆరోపణలపై వివరణ కోరగా ఏఈ మురళీకృష్ణ మాట్లాడుతూ – “అలాంటి ఆరోపణలు నిజం కావు. ఎవరు వచ్చినా మేము ఫీల్డ్‌కి వెళ్లి అన్ని పరిశీలించి, ఎస్టిమేషన్ వేసి పనులకు క్లియరెన్స్ ఇస్తాం. ఎవరినీ వివక్ష చేయడం లేదు” అని తెలిపారు.

## లోంక నర్సిములు త్వరగ కొలుకోని ప్రజా సేవల్లో కోనసాగాలి

– బీసీ కమీషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):

ఇటీవల మోకాలుకు గాయపడి శస్త్ర చికిత్స చేయించుకున్న తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, పెద్దేముల్ మండల హన్మాపూర్ మాజీ సర్పంచ్ లోంక నర్సిములు ముదిరాజ్‌ను సోమవారం ఆయన నివాసంలో బీసీ కమీషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ పరమార్శించారు.ఆయనతో పాటు బీసీ జేఏసీ నాయకుడు భాను , నరేష్ గౌడ్, సాయి మనోహర్‌తో పాటు తదితరులు ఉన్నారు. ఆనంతరం శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ...

లోంక నర్సిములు త్వరలో ఆరోగ్యం నుండి కొలుకోని ప్రజా సేవల్లో కోనసాగాలన్నారు. నర్సిములు ఆసుపత్రిలో చికిత్స పోందుతుంటు పేదలకు కంటి క్యాంపులు, శిభిరాలు ఏర్పాటు చేయడం, అనంతరం వారికి కండ్ల ఆఫరేషన్లు చేయించడం వారి సేవలు ఎన్నడు మరువలేని వన్నారు.ఇలాంటి నాయకుడు, సేవకులు వికారాబాద్ జిల్లాల్లో పుట్టడం మన అదృష్టమన్నారు. త్వరలో ఆరోగ్యం నుండి కొలుకోవాలని, ప్రజా పేవలో కొనసాగాలని కోరాడు. పేదలకు సేవ చేయడం పేద్దల చేసిన పుణ్యం అన్నారు.లోంక నర్సిములు ముదిరాజ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శ తీసుకోవలసి అవసరం ఉందన్నారు.



లోంక నర్సిములు ముదిరాజ్‌ను పరమార్శిస్తున్న శుభప్రద్ పటేల్

## తాండూరులో ఘనంగా జరుపుకున్న మాణిక్ రావు వర్ధంతి వేడుకలు...

### వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు

**తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 8):**

తాండూరు ప్రాంతం కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత స్వర్గీయ మాజీ మంత్రి ఎం. మాణిక్ రావు తొమ్మిదోవ వర్ధంతి వేడుకలు సోమవారం నాడు తాండూరు టౌన్‌లో నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఎం. రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా చేశారు.టౌన్లోని చించొల్లి రోడ్ మార్గంలో ఉన్న మాణిక్ రావు విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీటీ హాల్ వర్ధంతి సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రమేష్ మహారాజ్ రాజ్ మాట్లాడుతూ... తాండూరు ప్రాంతం అభివృద్ధికి మాణిక్ రావు ఎంతో కృషి చేశారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దార సింగ్, ఉత్తమ్ చందు, సాయిపూర్ నర్సిములు, జనార్ధన్ రెడ్డి,రాకేష్ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.



వర్ధంతి సభ దృశ్యం.

## రాజీ మార్గమే రాజమార్గం

- లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: సీఐ గురువయ్య



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్):** జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య పిలుపునిచ్చారు. సీఐ మాట్లాడుతూ, రాజీ మార్గమే రాజమార్గమని, చిన్న చిన్న తగాదాలు, వివాదాలు కోర్టుల్లో నెట్టుకు పోకుండా రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మంచిదని సూచించారు. ఈ నెల 13 వరకు మేడ్చల్ కోర్టులో లోక్ అదాలత్ కొనసాగుతుందని, అందులో కక్షిదారులు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని, దానిలో భాగంగానే లోక్ అదాలత్‌లో కేసులు త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు సీఐ గురువయ్య తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..



ఆర్థిక సహాయం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గౌడ్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి లో నిరుపేద కుటుంబానికి చెందిన పీరంపల్లి చంద్రమ్మ గుండె జబ్బుతో మరణించింది. విషయం తెలుసుకున్న గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురంపల్లి నర్సింలు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వడ్డే చిన్న వెంకటయ్య, ఆంజనేయులు, రాములు, వెంకటయ్య, బోరింగ్ నర్సింహులు, బోరింగ్ మల్లేష్, పెద్ద నరసింహులు, రాములు, ఎర్రం వెంకటయ్య, ఎర్రం చంద్రయ్య, గుల్ల మొగులయ్య, టీచర్ చంద్రయ్య, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై వివాహిత మృతి



విద్యుత్ ఘాతానికి మృతి చెందిన విజయలక్ష్మి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** విద్యుత్ ఘాతానికి గురై వివాహిత మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని చేల్లాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి విజయలక్ష్మి (36) ఆదివారం రాత్రి ఇంట్లో ఉండే సంపులో నీళ్లు పట్టుకొనుటకు మోటర్ పెట్టబోయి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై నీటి సంపులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త చిన్న వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.

## రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన భూ భారతి

# దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి
- ఎమ్మార్వోలతో విసి నిర్వహించిన అదనపు కలెక్టర్






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** జిల్లాలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్ లో పరిశీలించి పూర్తి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తహసిల్దార్లకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసిల్దార్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌లను ఆదేశించారు.ె ంవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్‌ను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ లను ఆదేశించారు.రేషన్ కార్డు కోసం వచ్చిన దరకస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన వారికే రేషన్ కార్డు వచ్చేలా చూడాలని, ఏట్టి పరిస్థితిలో అర్హత లేని వారికీ రేషన్ కార్డు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్ల దేనని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మంగ్లీ లాల్ ,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డిఓ వాసుచంద్ర, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## తాండూరు సెగ్మెంట్‌లోని రోడ్ల అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా...

- రోడ్ల పరిస్థితిని వివరించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి కే. వెంకట్ రెడ్డి



**తాండూరు,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 08):** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం కు సంబందించిన ఆర్ అండ్ బి రోడ్ల తీరు తేన్నుల గురించి సోమవారం నాడు రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. హైదరాబాద్ నగరంలోని తమ నివాసంలో మంత్రి వెంకట్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు పలువురు అధికారులతో కలిసి సమీక్షా చేశారు. తాండూరు నియోజకవర్గం రోడ్ల పరిస్థితి, నిధులకు సంబంధించి తదితర విషయాల గురించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంత్రి దృష్టికి తెచ్చారు.దింతో మంత్రి రోడ్ల స్థితి గతులు, కొత్త పనులు, తదితర వాటి గురించి అధికారులతో మాట్లాడి అభివృద్ధి లో వేగవం తం పెంచాలి అని ఆదేశాలు ఇచ్చారు. తాండూరు నియోజకవర్గం కు అధిక నిధులు ఇచ్చి వేగవంతగా పనులు సాగె విదంగా ఆదేశాలు ఇవ్వాలి అని మంత్రిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు.

## ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ గేటుకు తాళాలు - రైతుల ఆందోళన

### "డబ్బులు చెల్లించకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్యలు"



**మేడ్చల్,మేజర్ న్యూస్, (సెప్టెంబర్,8):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయ లోని ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ (టాటా) కంపెనీ ఎదుట రైతులు భారీగా ఆందోళన చేపట్టారు. కంపెనీ గేటుకు తాళాలు వేసి సోమవారం నిరసన తెలిపారు. తాము అందజేసిన పంటకు డబ్బులు ఇవ్వకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు దిగుతామని రైతులు హెచ్చరించారు.

రైతులు మాట్లాడుతూ – గత సంవత్సరం నవంబర్‌లో కంపెనీతో కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారం 100 ఎకరాలలో వరి సాగు చేసి, పంటను అందజేశామని తెలిపారు. పంట అందజేసిన 40 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా న్యాయం జరగలేదని, తాము రానుపోను ఖర్చులు పెట్టి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

రైతులు ఆరోపిస్తూ – "ఆర్గనైజర్ శ్రీపతి జగన్, కంపెనీ ఫీల్డ్ మేనేజర్ మోహన్ ఇద్దరు కుమ్మక్కై మమ్మల్ని మోసం చేస్తున్నారు. ఈ నెల 2న కంపెనీ యాజమాన్యం శ్రీపతి జగన్ అకౌంట్‌లో రూ.38 లక్షలు వేసినా, ఆయన మాకు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారు" అని విమర్శించారు.

"ఇప్పటికైనా మేడ్చల్ కలెక్టర్, వ్యవసాయ అధికారులు, పోలీసులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలి. లేకుంటే ఆవరణలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు దిగుతాం" అని రైతులు హెచ్చరించారు. ఈ ఆందోళనలో రైతు సంఘాల నాయకులు, సబ్ ఆర్గనైజర్ చంద్రశేఖర్, రైతులు మోహన్, ఎల్లయ్య, శేఖర్, ఎండీ అమిద్, సిద్ధిరాములు యాదవ్ (మాజీ సర్పంచ్), ఎండీ సజ్జు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08):** పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్మికులకు 2నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే విధులు బహిష్కరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పంచాయతీ కార్మికుల యూనియన్ చేవెళ్ల, షాబాద్ మండల కార్యదర్శులు చాకలి మల్లయ్య, బర్క సత్తయ్య, ఉపాధ్యక్షులు రాములు, అంతమ్మ, సాయిలు, లక్ష్మయ్య, చేవెళ్ల డివిజన్‌లోని వివిధ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి



**తుర్కయంజాల్,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 08) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డికి సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి మాట్లాడుతూ కోహెడలోని సురవరం కాలనీ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5లక్షలు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా బ్రాహ్మణపల్లి 6వ వార్డు పరిధిలోని సర్వే నెంబర్ 191లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని వెలికితీసి, స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా నారాయణరెడ్డి, నాయకులు టి.బాలయ్య, కె.నరేందర్ గౌడ్, ఎస్.జగన్ మోహన్ రెడ్డి, ఎ.అంజమ్మ, ఎస్.శ్రీనివాస్, బి.అంజమ్మ, ఎండీ ఫాతిమా, ఎన్.లక్ష్మమ్మ, ఎస్.లక్ష్మమ్మ, బి.నిర్మల, ఆర్.సంతోష తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచకపోతే భారీ ఉద్యమం

- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ
- కందుకూరులో వృద్దులు, దివ్యాంగులు, వితంతువులతో భారీ సభ



**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08):** వృద్దులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచకపోతే భారీ ఉద్యమం చేపడుతామని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలోని టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో ఎమ్మార్‌పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపల్లి కృష్ణ, ఎంఎస్‌పీ అధ్యక్షులు గండిపేట జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వృద్దులకు 2 వేల నుండి 4 వేలు, దివ్యాంగులకు 4 వేల నుండి 6 వేల వరకు తక్షణమే పెంచాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే సీఎంను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు.

వికలాంగులు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలతో హైద్రాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోని వచ్చిందని విమర్శించారు. తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జీల మాసాయిపేట యాదగిరి,ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ,వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్ప వెంకటేష్, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ ఎంపీపీ మంద జ్యోతిపాండు, మాజీ ఎంపీటీసీలు జంగయ్య, ఇందిర దేవేందర్,ఉన్ని వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు మంద సాయిలు, మస్కు బాబు, ముచ్చర్ల నర్సింహ,అందుగల కృష్ణ,రాజు, ఆదర్ల మహేందర్, పాండు,నర్సింహ, కె.నర్సింహ, కత్తుల వెంకటేష్, దివ్యాంగులు, వింతంతువులు, ఇంటరి మహిళలు పాల్గొన్నారు.

# రాజకీయంగా మైపాల్‌రెడ్డి ఉన్నత స్థానానికి చేరుకోవాలి

- ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి
- ఘనంగా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- పెద్ద ఎత్తున పాల్గొన గ్రామాల నాయకులు


మైపాల్‌రెడ్డిని సన్మానం చేసిన నాయకులు, అభిమానులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు మైపాల్‌రెడ్డి రాజకీయంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల రుద్రారం గ్రామానికి చెందిన పిన్నెముల మైపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దేముల్ మండలంతో పాటు తాండూరు పట్టణానికి చెందిన నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మైపాల్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అథితిగా చిన్నారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి తాండూరు ప్రాంత వాసులకు సుపరిచితులన్నారు. వారి కుటింబం కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా ఉండి ప్రజలకు సేవ చేశారని చిన్నారెడ్డి గుర్తు చేశారు. లక్ష్మారెడ్డి తనయుడు మహిపాల్‌రెడ్డి కూడ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మహిపాల్‌రెడ్డి రాజకీయ ంగా ఎంతో ముందుకు ఎదుగాలని చిన్నారెడ్డి అన్నారు. మైపాల్‌రెడ్డికి కూడ తాండూరు నియోజక వర్గంలో మంచి పేరు ఉందన్నారు. పెద్దేముల్, ఇందూరు, మంబాపూర్, గాజీపూర్, కందనెల్లి, అడ్కిచెర్ల, తట్టెపల్లి, నాగులపల్లి, రుద్రారం, నర్సపూర్, రెగోండి, రుక్మాపూర్‌చ పాషాపూర్, ఓంలానాయక్‌తండాతో పాటు పలు గ్రామాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున కేక్‌లు కట్ చేసి, సన్మానం చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. మంబాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్, మరియు పెన్నులను మంబాపూర్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్‌రెడ్డి, ఇందూరు గ్రామానికి చెందిన మండల యేవ నాయకుడు మహేష్‌కుమార్, టీ నర్సిములు, తలారి అంజయ్య, ఏసు, రాజశేఖర్‌తో పాటు పలువురు పాల్గొని విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, తాండూరు వ్యవాసాయ మర్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, మంబాపూర్ సీనియర్ యువ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ కోహీర్ రవిశంకర్, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోమ్ము గోపాల్‌రెడ్డి, రాధకృష్ణరెడ్డి,మైనార్టీ రాష్ట్ర నాయకుడు రియాజ్, పెద్దేముల్ మండల యువ నాయకుడు ఇందూరు మహేష్‌కుమార్, విద్యాసాగర్, మాజీ సర్పంచ్‌లు మేహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దాసరి నర్సిములు, తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు, మండల వర్కింగ్ ప్రసిడింట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్, పెద్దేముల్ మండల డీలర్ ంఘం అధ్యక్షుడు ఆంజయ్య, నాయకుడు గోపాల్‌పూర్ సంజీవరెడ్డి,హన్మంతు,సాబేర్ ,నహీమ్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.





## రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు

# రాజకీయ ప్రతినిధులు సహకరించాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సుధీర్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కోరారు. సోమవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని ఛాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగింది. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుకాణా సముదాయాలకు పరిహారం అందించాలి

### మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌనన్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 8): దుకాణా సముదాయాలకు నష్ట పరిహారం అందించాలని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొడంగల్‌లో రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక మక్కా మస్జీద్ ముందు ఉన్న దుకాణా సముదాయా లను తొలగించాలని అధికారులు చెబుతుండటంతో పరిహారాన్ని అందించేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. గతంలో 2009లో రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పరిహారం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు దుకాణా సముదాయాలను తొలగించడం జరిగిందన్నారు. అప్పట్లో పరిహారం అందించకపోయినా దుకాణా సముదాయాలను నిర్మించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మస్జీద్ ముందు ఉన్న దుకాణా సముదాయాలను తొలగించాలని అధికారులు చెబుతుండటంతో పరిహారం అందించేందుకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు.

## మండల రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**ధారుర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8):** మండలంలోని అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షలు,కార్యదర్శులుతో యం.పి.టి.సి,జడ్పిటిసిల ఎన్నికల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్‌ల ప్రచురణకు సంబంధించి మండల స్థాయి సమావేశము సోమవారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ జాబితాలు, పోలింగ్ స్టేషన్ల జాబితా ఆగస్టు 6న మండల కార్యాలయం నందు,గ్రామ పంచాయతీ కార్యాలయాల యందు ప్రదర్శించడం జరిగిందని వాటి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని కోరడం జరిగినదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి,సహాయ జిల్లా ఎన్నికల అధికారి, నర్సింలు తెలిపారు. మండలంలో మొత్తం12ఎంపిటిసి ఓటర్ జాబితా,69 పోలింగ్ స్టేషన్ల జాబితా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలియజేస్తూ ఆయా పార్టీల అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ సాజిదాబేగం,ఎంపీ ఓ షఫీ ఉల్లా ఖాన్,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆఫీస్,ఎంఐఎం నాయకుడు మోయుష్, బిజెపి నాయకుడు రాజు నాయక్ తదితరులు హాజరయ్యారు.

## చెన్నారంలో తాగునీటి ఎద్దడి నివారణకు కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు భీమ్ శెట్టి అనీల్ కుమార్ ప్రత్యేక చోరువతో సమస్యకు పరిష్కారం



**యాలాల మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 08)** గతవారంలో మండలం పరిధిలోని చెన్నారం గ్రామంలో త్రాగునీరు కోసం కాలనీ వాసులు నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకుని తాండూరు కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు భీమ్ శెట్టి అనీల్ కుమార్ సుమారు ఎనభై వేల రూపాయలతో సోమవారం గ్రామంలోని బోర్లను కడిగించి ప్రెస్సింగ్ చేసి బోర్లకు స్టార్టర్లు పెట్టించి కేబుల్ వైర్లను నాలుగు మోటర్లను బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి గ్రామ పెద్దల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు,గ్రామస్థులు నీటి సమస్య తీర్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ శెట్టి అనీల్ కుమార్.కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు భీమయ్య గ్రామ మాజీ సర్పంచ్‌లు మల్లయ్య,సాయిలు,పవన్ రెడ్డి గ్రామ పంచాయతీ సెక్రటరీ శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనులు ఎలా సాగుతున్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కడుమూరి రాంరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు మోత్కూరు వెంకటేష్, ఐలగారి కృష్ణయ్య, చాకలి రాములు, కె.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ తక్షణమే మార్చాలి



- పేద రైతుల భూములను కాపాడాలి
- పేదల భూములు లాక్కోవడం అన్యాయం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ ను తక్షణమే మార్చాలంటుభూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని చెన్నంపల్లి, సింగంపల్లి, మాడుగుల మండలంలోని అన్నేబోయినపల్లి, నల్ల వారి పల్లి, చంద్రాయన్ పల్లి, తోపాటు, ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని ముచ్చుకుంట తండా తో పాటు మండలంలోని పోలేపల్లి శివారు గ్రామాలకు చెందిన పలువురు రైతులు తమ భూ ములను కాపాడాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి అధ్వర్యంలో ధర్నా ,రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.సోమవారం ఆమనగల్లు పట్టణంలో త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులు, ప్రజాసంఘాల నాయకులు హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారిపై బైఠాయించి. ర్యాలీ ధర్నా, రాస్తారోకో చేపట్టి తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఉపాధ్యక్షులు జంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. బడా బాబులు. భూస్వాములు భూములను రక్షించేందుకు కొత్తగా అలైన్మెంట్ను తీసుకువచ్చి సన్న, చిన్న కారు రైతుల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రియల్ టర్ల భూములను కాపాడడం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చి, రైతుల భూములను రింగురోడ్డు పేరుతో లాక్కోవడం దౌర్జన్యం అన్నారు. రోడ్డు అలైన్మెంట్ ను సమీక్షించి అందరికీ ఆమోదయోగ్యమైన అలైన్మెంట్ ను రూపొందించి ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భూనిర్వాసితులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్నిహెచ్చరించారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్డు రైతుల వ్యవసాయ భూముల నుంచి వెళుతుందని రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణంలో రైతులుభూములు కోల్పోతే వారు జీవనోపాధి కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి అలైన్మెంట్ మార్చి చిన్న, సన్న కారు రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, రైతు సంఘం జిల్లా నాయకులు పగడాల యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల అంజయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య, ప్రజాసంఘాల నాయకులు పిప్పళ్ళ శివశంకర్, గుమ్మడి కురుమయ్య, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీను, ప్రజా సంఘాల నాయకులు పరమేష్, శివగల్ల రమేష్, దుబ్బ చెన్నయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, భూ నిర్వాసితులు తిరుపతి, రాజు, కృష్ణ, లక్ష్మయ్య, జ్యోతి, రాఘవేందర్, జంగమ్మ, బలరాం, రాకేష్, శంకర్, రవీందర్, చెన్నయ్య, యాదమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుక పోయినందుకు ఆయా తండాల గిరిజనులు 50. వేల రూపాయలకు పైగా ఖర్చుతో రోడ్డు



జిల్లేడు-. చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:8): మండల పరిధిలోని దేవుల తాండా, వాచ్య తండా, సుభ్య తండా, లోక్య తండా, హోంలా తండా లకు వెళ్ళాలంటే ఎప్పుడో వేసిన మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా దని రమేశ్ నాయక్ అవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడి బంద్రై వారం రోజుల నుండి మండల పరిధిలోని ఎం పి డి ఓ, తహశీల్దార్ కార్యాలయ చుట్టూ తిరిగి వచ్చిన తరువాత మా తండలా గిరిజనుల ము కూర్చొని ఆలోచిస్తు న్నము. మన రోడ్డును ప్రభుత్వం స్పందించి ట లేదు అని మనమే చందాలు వేసుకుని రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయా తండాలో నీ విద్యార్థులకు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు. అప్పుడే అక్కడ ఉన్న గిరిజనులు 50 వేల రూపాయ లు పోగుచేసి నరని ఆయన తెలిపారు. వెంటనే 2 జే సి బీ లను రప్పించి ఈ రోజు రెండు కిలోమీటర్లు మట్టి రోడ్డు వేశారు. ఈ రోడ్డు కు చందాలు వేసుకు న్న వారు వినోద్ నాయక్, కావాలి రాజు, రవీం దర్ నాయక్, కిషన్ నాయక్, పాండు నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, రజునాయక్, వెంకట్నాయక్, సంతోష్ నాయక్, లాలునాయక్, శ్రీను నాయక్, శివ నాయక్, పొమ్యానాయక్, గణేశ్ నాయక్, చందర్ నాయక్, లక్ష్మణ నాయక్, గోపాల్ నాయక్, రాంచందర్ నాయక్, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య అందరివాడు గణపయ్య లడ్డుకి మతాలకు అతీతంగా వేలం పాటలో పాల్గొన్న భక్తులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) గణపయ్య లడ్డుకి కుల మతాలకతీతంగా వేలం పాటలో పాల్గొని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకుంటున్నారు. బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ లో సల్మా బేగం కుటుంబ సభ్యులు 141500 వేల రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకున్నారు.

# పైప్‌లైన్ సమస్యను పరిష్కరించాలి...





మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8)ః మణికొండ మున్సిపల్‌లోని పైప్‌లైన్ పరిస్థితి దీనావస్థస్థితిని గురించి ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానికులు బిఆర్‌ఎస్ మున్సిపల్ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్ మాట్లాడుతూ ఉస్మాన్‌సాగర్ గండిపేట రిజర్వాయర్ నుండి నీటి పైప్‌లైన్ హెరిటేజ్ చానెల్ అనబడే నీటి కాలువ కోకాపేట, నార్సింగ్, పుప్పాలగూడ, మణికొండ, షేక్‌పేట, మోహదిపట్నం గుండా ఆసిస్‌నగర్, ఫిల్టర్ బెడ్ వరకు త్రాగు నీరు వెళ్లడానికి గానూ కట్టిన క్యాండ్యూట్ కాలువ నేడు దీనావస్థలో ఉన్న విషయం పలుమార్లు జలమండలి అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కనీసం ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారం వైపు ముందడుగు వేయాలని అన్నారు. త్రాగు నీరు వృదాగా 24 గంటలు ధారాళముగా ప్రవహిస్తుందని అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను కలిసిన రాచర్ల వెంకటేశ్వర్లు



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8 ): టీపీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టి ఏడాది గడుస్తున్న సందర్భంగా మహేష్ గౌడ్ ను సోమవారం యాచారం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా గాంధీ భవన్ లో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కరెంట్ షాక్‌తో గేదె మృతి

**బాధిత కుటుంబానికి నష్టపరహారం చెల్లించాలి - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య**



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8 ): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వెరసి గేదె కరెంట్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని నజ్దిక్ సింగారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. రైతు పుణ్యమూర్తి రాములు తెలిపిన వివరాల ప్రకారం తాను గేదెలను మేపుకుంటూ రోడ్డు పక్క నుంచి వస్తుండగా రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పెరిగిన గడ్డి ని తినడానికి వెల్లి లక్ష రూపాయల విలువ చేసే తన గేదె చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య మాట్లాడుతూ... ట్రాన్స్ ఫార్మర్ భూమికి దగ్గర గా ఉండడం, కంచె ఏర్పాటు చేయకపోవడమే ప్రమాదానికి కారణమని విద్యుత్ అధికారులపై మండిపడ్డారు. గతం లో మండల కేంద్రంలోని చాలా గ్రామాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగి మూగజీవులు ప్రాణాలు వదిలాయని, మూగజీవులపై ఆధారపడి జీవిస్తున్న రైతులు తగిన సహాయం అందక దిగాలు చెందుతున్నారని, ప్రభుత్వం, అధికారులు ఇకనైనా మేలుకోవాలని సూచించారు. రైతు పుణ్యమూర్తి రాములకు లక్ష రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) శివ సాయి నగర్ వైద్యనాథేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో వినాయక లడ్డు ను 2.5 లక్షల కు నాగేష్ అపర్ణ దంపతులు వేలంపాటలో దక్కించుకున్నారు.

# పెన్షన్‌లు పెంచాలి

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా



**వికారాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8) :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, తీవ్ర వైకల్యం కలవారికి వెంటనే పెన్షన్లు పెంచి ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్నా కు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, పెన్షన్ దారులు వారి గోడు వినిపించడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో కొద్దిసేపు కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగతో పాటు మరికొందరు రాష్ట్ర నాయకులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌ను కలిసే అవకాశం ఇవ్వడంతో, అదనపు కలెక్టర్‌కు మెమొరండం ఇచ్చి పెన్షన్ దారుల సమస్యను వివరించారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్ మాదిగ, రాష్ట్ర నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల హామీ ప్రకారం దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4,000 లు పెంచి అలాగే తీవ్రవైకల్యం గల వికలాంగులకు రూ.15,000 పెన్షన్ వెంటనే ఇవ్వాలి డిమాండ్ చేశారు. హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలని అన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్న నూతన పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి ఇప్పటి వరకు మంజూరు చేయాలని అన్నారు. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా నైనా అమలు చేయాలి. వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేసి, ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలన్నారు. ఎన్నికల హామీ ప్రకారం వారికి అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వైఆర్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొడిగంటి మల్లికార్జున మాదిగ ప్రధాన నాయకత్వం మాట్లాడుతూ.. అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో లక్షలాది మందితో జరగబోయే చేయూత పెన్షన్ దారుల దివ్యాంగుల పెన్షన్ దారుల మహాగర్జన కార్యక్రమం నిర్వహించేలోపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్, చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంజుల రెడ్డి, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య ను వేధించిన భర్తకు ఏడాది జైలు శిక్ష మరియు రూ. 500 జరిమానా....



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** భార్య ను వేధించిన భర్త కు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విధిస్తూ కోడంగల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీరామ్ తీర్పు వెల్లడించారని మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ తెలిపారు. వివరాల్లోకి వెళితే 10.08.2019 రోజున లగచెర్ల గ్రామానికి చెందిన చౌదర్పల్లి సుజాత మహిళా పోలీసు స్టేషన్‌కు వచ్చి తన భర్త మరియు అత్త మామలు అంతా కలిసి తనను అదనపు వరకట్నం కోసం వేదిస్తున్నారు అని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ జి. శ్రీకాంత్ కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసు ను నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను ఫైల్ చేసి కోడంగల్ కోర్ట్ నందు సమర్పించగా,కోడంగల్ మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వ పరాలు పరిశీలించిన పిదప నేరస్తునికి సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఇట్టి కేసులో నేరస్తునికి శిక్ష పడడేవిదముగా పని చేసిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్ సి. రామకృష్ణను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అభినందించారు.

## మల్లారెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన పోచారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08) :** పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్ళి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి శాలువా, గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలుస్తున్న పేదల పెన్నిధి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మల్లారెడ్డి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే ఇలాంటి జన్మదిన వేడుకలను మునుముందు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామల యాదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి , నాయకులు టింకు గౌడ్, నీరుడి నవీన్ ముదిరాజ్, నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్, సామల కొండల్ రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్ నాయక్, ప్రవీణ్ గౌడ్, షభీర్, టిం ఎన్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాపై రాజకీయ నాయకులతో సమావేశం..

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై, ఓటర్ జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామకృష్ణ నాయక్ తెలిపారు.సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో ఓటర్ లిస్ట్ ముసాయిదా జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామాల్లో ఉన్న అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ నాయక్

ముదిరాజ్, రవిందర్ నాయక్, బిజేపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, గాదె మహిపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గజ్జి లక్ష్మయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, చలివేంద్రం మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17 నుండి స్వస్తు నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**వికారాబాద్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 8) :**

జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు మరియు MLHPలతో జూమ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వస్తు నారి స్వశక్త్ పరివార్ అభియాన్ ( అతివ ఆరోగ్య మస్తు) కార్యక్రమంను మన జిల్లాలో కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నాడు మరియు అక్టోబర్ 2 తేదీలలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని మరియు సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు ప్రతిరోజు పది ఆరోగ్య క్యాంపులు ( నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు, ఒక సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు ఒక ప్రైవేటు ఆసుపత్రులలో) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెల్త్ క్యాంపులలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య అధికారులు పాల్గొన్నారు.

# భోదనాభ్యసన సామాగ్రి ప్రదర్శన

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో మండల స్థాయి టి ఎల్ యం మేళా (భోదనాభ్యసన సామాగ్రి ప్రదర్శన) కార్యక్రమం మండల విద్యాధికారి ఈ వెంకట్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాతమిక మరియు ప్రాతామికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారు తెలుగు, ఆంగ్లము, గణితం, పరిసరాల విజ్ఞాననీ, కు సంభందించి తయారు చేసినటి ఎల్‌యంఎస్ ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతితి గా మండల ఎంపీడీఓ గ్యామా పాల్గొన్నారు. అన్ని టిఎల్‌యంఎస్ పరిశీలించారు, విద్యార్థులకు టిఎల్‌యంఎస్ ఉపయోగించి బోదించడం వల్ల వారిలోని సృజనాత్మక ఆలోచన పెంపోంది చదువు పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈటి ఎల్ యం ఎస్‌లో ప్రతి సబ్జెక్టు నుంచి మొదటి రెండవ స్థానం లో ఎంపిక కాబడిన టి ఎల్ యం ఎస్ ను జిల్లా స్థాయి



లో ప్రదర్శన కు పంపడం జరుగుతుంది,తెలుగు లో మోత్కూర్, పాలేపల్లి, మల్లేపల్లి పాఠశాలు,, ఆంగ్లము లో బుద్లాపూర్, గుండాల, ఐలాబాద్ తండా,, గణితంలో హుస్సేన్ నాయక్ తండా, మల్లేపల్లి తండా, పరిసరాల విజ్ఞాననీలో దాదాపూర్, శివారెడ్డి పల్లి, బట్లకుంట తండా, పాఠశాలల ను ఎంపిక చేసి బహుమతి ప్రధానము, ప్రశంషాపత్రము అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో దోమ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఏం ఆర్ సి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగారం ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయ దినోత్సవం

**● పదవ తరగతి విద్యార్థులకు ఛాలెంజ్ ట్రోఫీ అందించిన ప్రముఖ న్యాయవాది బోడ శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్ కర్రె గణేష్ ● ముఖ్య అతుధులుగా హాజరైన కీసర సిఐ ఆంజనేయులు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి**

కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 08): భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో భాగంగా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. నాగారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు అద్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిలుగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి, కీసర సిఐ ఆంజనేయులు లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఛాలెంజ్ ట్రోఫీ, పే బ్యాక్ టు స్కూల్ కార్యక్రమ నిర్వాహకులు అడ్వకేట్ శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్ కర్రె గణేష్‌లు మాట్లాడుతూ మేం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో స్థిర పడ్డాం. మేము చదివిన పాఠశాలకు తిరిగి ఏమైనా ఇవ్వాలనే ఉద్దేశంతో పదవ తరగతి విద్యార్థుల భవిషత్‌ను దృష్టిలో పెట్టుకొని ఛాలెంజ్ ట్రోఫీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గతేడాది కీసర పాఠశాల కి ఈ ట్రోఫీ దక్కిందని ఈ యేడు (2024-25)సంవత్సరంకు మండలంలో నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధమ స్థానంలో నిలిచినందుకు ట్రోఫీనీ బహుకరిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది కూడా నిలుపు కావాలని కోరారు. నాగారం మాజీ ప్రధానోపాధ్యాయులు అరవిందం ఇచ్చిన స్ఫూర్తితో భాగంగా ఛాలెంజ్ ట్రోఫీ, పే బ్యాక్ టు స్కూల్ వంటి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని ఇందులో భాగంగా పాఠశాల్లో నెలకొన్న



సమస్యల పరిష్కారంకై 11వేల నగదును అందిస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్య అతిథి నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే చదువు కోవాలని పెద్దయిన తరువాత చదువు విలువ తెలిసినా చదవ లేమని, ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉండాలని అన్నారు. కీసర మండల సిఐ ఆంజనేయులు గారు మాట్లాడుతూ డ్రగ్స్, ఫోన్‌కి ఎడిక్ట్ అవ్వవద్దని పిలుపు ఇచ్చారు. విద్యార్థులు అందరికీ 6నెలల్లో షూస్ ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రవీందర్, శ్రీనివాస్ గౌడ్, బోడ శ్రీనివాస్, జ్యోతి, ఎస్ ఐ నాగరాజు, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి అరవింద్ కుమార్, రఘు, శ్రీదేవి ,సుమతి, ఎ. సంధ్యా రాణి, బి. సంధ్యా రాణి, అజీజ్ అహ్మద్, మలోత్ నాయక్, వందన, పద్మ, వరమ్మ,సత్యశ్రీ, సరిత, సంజయ్ రాణి, అర్చన, సుప్రజ, పాండురంగారెడ్డి గాయత్రీ, అర్చన, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు క్లర్క్ జాయ్ మెర్సీ వాలంటీర్ , శ్రీవిద్య, పావని, పవిత్ర అటెండర్ లక్ష్మీ, సంధ్య లు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి పీఎచ్సీలో దంత శస్త్రచికిత్స విజయవంతం

**● ఆధునిక వైద్య సేవలతో ముందుకు : డిఎంహెచ్వో డాక్టర్ సీ. ఉమా గౌరి**

**● జైంట్ సెల్ ఫైబ్రోమా తొలగింపు - క్యాన్సర్ సంబంధం లేనిదని వైద్యుల స్పష్టం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8):** జిల్లాలోని మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆధునిక దంత చికిత్స విభాగంలో వైద్యులు విజయవంతంగా సోమ వారం అరుదైన శస్త్రచికిత్స చేశారు. 43 ఏళ్ల మహిళ దవడ కుడి భాగంలోని రెట్రోమోలర్ ప్రాంతంలో ఏర్పడిన పాపిలోమాను వైద్యులు తొలగించారు.

తీసిన నమూనాను ఆర్మీ డెంటల్ కాలేజీకి బయాప్సీ కోసం పంపగా, రిపోర్టులో అది జైంట్ సెల్ ఫైబ్రోమా అని నిర్ధారణ అయ్యింది. ఇది



అరుదైన దంత శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యులు

సాధారణమైన ట్యూమర్ మాత్రమేనని, క్యాన్సర్ సంబంధం లేనిదని వైద్యులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ %-%“సంక్లిష్టమైన దంత వ్యాధులకైనా, శస్త్రచికిత్స సేవలకైనా మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.సీ ఉమా గౌరి

కేంద్రంలోని ఆధునిక దంత చికిత్స విభాగంలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. డా. వినోద్ ఆధ్వర్యంలో రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందుతున్నాయి. ప్రజలు ఈ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలి” అని పేర్కొన్నారు.

# అసంపూర్తిగా వదిలిన కమ్యూనిటీ హాలు - ప్రజల్లో అసంతృప్తి

**● మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన రావల్ కోల్ బీసీ హాలు**



**మేడ్చల్,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 8):** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మూడు సంవత్సరాలుగా అసంపూర్తిగానే నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా ప్రారంభించిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో, భవనం ఎముకల నిర్మాణంలా పడి ఉండటమే తప్ప ప్రజలకు ఉపయోగం లేకుండా పోతుంది. వివరాల్లోకి వెళ్తేఅప్పటి ప్రభుత్వం 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా, కాంట్రాక్టర్ దాదాపు 50 శాతం పనులు పూర్తి చేశాడు. అయితే మిగిలిన నిధులు విడుదల కాలేదనే సాకుతో పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. అప్పటి నుండి ఇప్పటివరకు నిర్మాణం కదలిక లేకుండా మిగిలిపో యింది. ఇక నూతన ప్రభుత్వం గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చినా, ఈ ప్రాజెక్టుపై ప్రజాప్రతి నిధులు, అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడం స్థానికుల్లో అసంతృప్తి రేపుతోంది. ప్రజలు మాట్లాడుతూ“ప్రజా అవ సరాల కోసం నిర్మించాల్సిన హాలు ఇలా మధ్యలోనే వదిలేయడం విచారకరం. వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి” అని డిమాండ్ చేస్తున్నారు.

# రాజకీయ నేతలతో ఎంపీడీవో సమావేశం



**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 8):** ఓటరు ముసాయిదా జాబితా, పోలింగ్ బూత్ లపై సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ఉషశ్రీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సహకరించాలన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పిటీసి ఓటరు ముసాయిదా, పోలింగ్ స్టేషన్ ల జాబితాను గ్రామ పంచాయతీ వార్డుల వారీగా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కొడంగల్ మండలంలో 25 గ్రామ పంచాయతీలు, 222 వార్డులు, 32, 205 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. సమావేశంలో సూపరిండెంట్ బాలకృష్ణారెడ్డి, ఎంపీవో జైపాల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బుస్స చంద్రయ్య, మురళీధర్ రెడ్డి, రమేశ్ బాబు, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్‌లుగా కాకుండా ఇంజనీర్ లీడర్లుగా ఎదగాలి - వి.వి. లక్ష్మీనారాయణ

**● హిట్స్ కళాశాలలో నూతన విద్యార్థుల ఓరియెంటేషన్ డే ఉత్సవం ఘనంగా..**

**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) :** “ప్రతి విద్యార్థి కేవలం ఇంజనీర్‌గా కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్ లీడర్ గా ఎదగాలి. భవిష్యత్‌లో దేశ అభివృద్ధి ఇలాంటి ఇంజనీర్ లీడర్లపై ఆధారపడి ఉంటుంది” అని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

సోమవారం కీసర మండలంలోని బోగారం గ్రామంలో హెూలీ మేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (%ఎ×ఋ%)లో నూతన విద్యార్థుల ఓరియెంటేషన్ డే (పరిచయ వేదిక) ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఫౌండర్ చైర్మన్ డాక్టర్ అరవింద్ వరప్రసాద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తన ప్రసంగంలో ఆయన విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. లండన్ విశ్వవిద్యాలయం సందర్శనలో వయసుతో సంబంధం లేకుండా వృద్ధులు కూడా చదువుకుంటున్న దృశ్యం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గుర్తుచేశారు. విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ – సినిమాలు, సోషల్ మీడియాలో సమయం వృథా చేయకుండా కళాశాలలో గడిపే నాలుగేళ్లలోనే తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్వేచ్ఛలు, బాధ్యతల మధ్య తేడా, అలాగే సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ మధ్య వ్యత్యాసాలను ఉదాహరణలతో వివరించారు.

విద్యార్థులు లైబ్రరీలో చదువుతూ, ప్లేగ్రౌండ్‌లో ఆడుతూ, ప్రతిరోజూ యోగా సాధన చేస్తే మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ అబ్దుల్ కలాం, వెర్గీస్ కురియన్ (అమూల్), సత్య నాదెళ్ల వంటి మహనీయులు ఇంజనీర్‌లుగా కాకుండా ఇంజనీర్ లీడర్లుగా నిలిచారని గుర్తు చేశారు. చింతకింది మల్లేశం, దశరథ్ మాంజీ, ఉదయ్ మరాఠీ వంటి ప్రజా నాయకుల చరిత్రను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ %-% హిట్స్ పూర్వ విద్యార్థుల్లో కొందరు మిలియన్ డాలర్ల స్టార్టప్ కంపెనీలు నడుపుతున్నారని, మరికొందరు కళారంగం, సినిమాల్లో రాణిస్తున్నారని గర్వంగా తెలిపారు. వారిని చూసి నూతన విద్యార్థులు కూడా గొప్పవారిగా మారాలని ఆకాంక్షించారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తెచ్చిపెట్టాలని పిలుపునిచ్చారు.

మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన వ్యాపారవేత్త వర్ష కనకాల మాట్లాడుతూ – ప్రస్తుత ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వెల్డింగ్ టెక్నాలజీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, విద్యార్థులు ఈ



రంగాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ కళాశాల ప్రత్యేకతలను వివరించారు. ఇన్‌క్యూబేషన్ సెంటర్, లైబ్రరీ, ల్యాబొరేటరీ, ప్లేగ్రౌండ్ వంటి సదుపాయాలను వినియోగించుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ తులసి రామారా వు, వైస్ చైర్మన్ డాక్టర్ పి. సతీష్ కుమార్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.